మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA


సోమవారం MONDAY 25.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 180 ‖ వెల (Price) రూ.6.50


సోమవారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 5-49. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి తెల్లవారుజామున 5-47 వరకు. నక్షత్రం: రోహిణి రాత్రి 9-39 వరకు. వర్జ్యం: పగలు 1-23 నుంచి పగలు 3-10 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 3-25 నుంచి తెల్లవారుజామున 5-04 వరకు. రాహుకాలం: ఉదయం 8-07 నుంచి ఉదయం 9-29 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-50 నుంచి పగలు 3-34 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-24 నుంచి రాత్రి 8-01 వరకు.




రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి తరువాత చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇందుకోసం చర్చిలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మెదక్‌లోని ప్రపంచ ప్రఖ్యాత సీఎస్ఐ చర్చిలో సోమవారం తెల్లవారుజామున క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక, క్రిస్మస్ ట్రీ, పునరుత్థానానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన నక్షత్రాలతో చర్చి కొత్త శోభ సంతరించుకున్నది. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహా పలువురు ప్రముఖులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




# తెలంగాణను బలి పెట్టొద్దు!

“ వెలుగులను ఆరిపోనివ్వం ప్రగతిని ఆగిపోనివ్వం

## మాపై కక్ష ఉంటే తీర్చుకోండి.. రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చకండి
## దేశానికే ప్రగతి దివిటీగా మార్చినం.. ఆ దీప్తిని మసకబారనివ్వొద్దు
## తెలంగాణ అస్థిత్వాన్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయొద్దు: కేటీఆర్

**10 ఏండ్లు.. 5 విప్లవాలు**

**హరిత విప్లవం**
ధాన్యం, ఇతర పంటల ఉత్పత్తి విలువ రూ.1.50 లక్షల కోట్లు. ధాన్యం దిగుబడి 68 లక్షల టన్నుల నుంచి 3.5 కోట్ల టన్నులకు పెరుగుదల

**గులాబీ విప్లవం:**
15 వేల కోట్ల సంపద సృష్టి 2012లో గొర్రెల సంఖ్య 12.8 మిలియన్లు.. 2019లో 19.1 మిలియన్లు

**నీలివిప్లవం**
30 వేల కోట్ల సంపద సృష్టి 2014-15లో చేపలు, రొయ్యల ఉత్పత్తి 2.68 లక్షల టన్నులు. 2023 నాటికి చేపలు, రొయ్యల ఉత్పత్తి 3.90 లక్షల టన్నులు

**శ్వేతవిప్లవం**
పాల ఉత్పత్తి 2014లో 4.2 మిలియన్ టన్నులు 2021-22లో 5.8మిలియన్ టన్నులు

**పసుపు విప్లవం**
2014 తరువాత 27,376 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు 2025 నాటికి 20 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యం

**నేడు తెలంగాణ కీర్తి హిమాలయమంత**
**అమరులు, ప్రజలు, కేసీఆర్ శ్రమఫలమిది**
**అనేక కష్టాలను దాటి రాష్ట్రాన్ని బాగుచేసినం**
**దేశానికే దిక్సూచిగా తెలంగాణను నిలబెట్టినం**
**రాష్ట్రంలో పేదరికాన్ని 16.12% తగ్గించినం**
**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**పదేండ్ల ప్రగతిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**
**సర్కారు శ్వేతపత్రంలోని తప్పులకు**
**'స్వేదపత్రం' పేరిట పవర్‌ఫుల్ కౌంటర్**

హైదరాబాద్, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ): 'తెలంగాణ రాష్ట్రం దేశానికే దీపస్తంభం. దానిని ఆరిపోనివ్వం.. ఆగిపోనివ్వం. ప్రజల పక్షాన నిలబడ్తాం. తెలంగాణ సమిష్టి సంపద. అది ఒక వ్యక్తిదో, ఒక పార్టీతో కాదు. నాలుగు కోట్ల ప్రజల సమష్టి సంపద' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు అన్నారు. తెలంగాణను ఎవరు అగౌరవపరిచే ప్రయత్నం చేసినా బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ పాలనపై అసెంబ్లీ సాక్షిగా తామే ఏ విచారణకైనా సిద్ధమని చెప్పామని గుర్తుచేశారు. తప్పుచేస్తే భయపడ్తాం కానీ, ఏ తప్పు చేయకున్నా నిందలేస్తే › 3వ పేజీలో

## 50 లక్షల కోట్ల సంపద సృష్టించాం

**రాష్ట్ర అప్పు రూ.3,17,015 కోట్లే**
**6,71,757 కోట్ల అప్పు అసత్య ప్రచారమే**
**అప్పుతో పోలిస్తే 16 రెట్లు పెరిగిన ఆస్తులు**
**లేని అప్పును చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**విఫల రాష్ట్రంగా చిత్రీకరించే కుట్ర: కేటీఆర్** › 3

## ప్రాజెక్టుల్ని బద్నాం చేయొద్దు

**పాలమూరు, కాళేశ్వరం ప్రధాన పనులు పూర్తి**
**మీరు కాలువలు తవ్వండి.. నీళ్లివ్వండి**
**సీతారామ, చనాక కొరాట ప్రారంభించండి** › 2

## ఏ విచారణకైనా మేం సిద్ధం

**అన్నింటినీ న్యాయంగా ఎదుర్కొంటాం**
**కాంగ్రెస్‌వి ఆరు కాదు.. 412 హామీలు**
**ప్రజల కోసం పోరాడుతూనే ఉంటాం: కేటీఆర్** › 2



## తెల్లకార్డు ఉంటేనే ఆరు గ్యారెంటీలు

రేషన్‌కార్డు ఆధారంగానే దరఖాస్తుల స్వీకరణ
ఈ నెల 28 నుంచి 'ప్రజాపాలన' కార్యక్రమం
జనవరి 6 వరకు అర్హుల నుంచి దరఖాస్తులు › 10
ఒక్కో బృందానికి రోజుకు 2 గ్రామాల బాధ్యత
జనవరి 6 తర్వాత కూడా దరఖాస్తుల స్వీకరణ
కలెక్టర్ల సమావేశ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి

## మరో ఏడుగురు అధికారుల బదిలీ › 8


జాబితాలో ఆరుగురు ఐఏఎస్, ఒక ఐపీఎస్
ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధప్రకాశ్
పౌరసరఫరాల కమిషనర్‌గా డీఎస్ చౌహాన్

# 18 గంటలు పనిచేయాల్సిందే

- ఇష్టం లేకపోతే తప్పుకోండి.. లేదంటే బదిలీ చేస్తాం
- 6 గ్యారెంటీల బాధ్యత జిల్లా కలెక్టర్లు, ఎస్పీలదే
- నియోజకవర్గానికో స్పెషల్ ఆఫీసర్ నియామకం
- దరఖాస్తులను డిజిటలైజ్ చేసి సర్కారుకు పంపాలి
- స్క్రూటినీ అనంతరం అర్హులైన వారికి పథకాలు
- నకిలీ విత్తనాలమ్మితే కంపెనీల ఆస్తులు అటాచ్
- గంజాయి అన్న పదం రాష్ట్రంలో వినిపించొద్దు
- పౌరులతోనే ఫ్రెండ్లీ పోలీసింగ్.. క్రిమినల్స్‌తో కాదు
- సదస్సులో కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ): ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు ప్రతి రోజు 18 గంటలు పని చేయాల్సి ఉంటుందని, దీనికి మానసికంగా, శారీరకంగా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎవరికైనా ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో ఇష్టం లేకుంటే, ఎక్కువ పనిచేయాల్సిన ఈ బాధ్యత తమకు ఎందుకు? అనిపిస్తే నిరభ్యంతరంగా చెప్పాలని, వారిని బదిలీ చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. 6 గ్యారెంటీల అమలు బాధ్యత కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులదేనని చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమం అమలుపై ఆదివారం సచివాలయంలో కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామసభల ద్వారా నిస్సహాయులకు సంక్షేమ ఫలాలు అందించేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి అధికారులే వారధిగా ఉండాలని చెప్పారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామసభలను నిర్వహిస్తున్నామని, ఇందుకు సంపూర్ణమైన సహకారం ఉండాలని కలెక్టర్లకు సూచించారు. పకడ్బందీగా సమాచారాన్ని › 10వ పేజీలో

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల నియామకం › 10



## 24 గంటల్లో 656 కరోనా కేసులు › 11

**దేశంలో 3,742కు చేరిన కొవిడ్ యాక్టివ్ కేసులు**

## స్కిల్ ఉంటే జాబ్ పక్కా


**ఐటీలో ట్రెండింగ్ ఉద్యోగాలకు ఆకర్షణీయ వేతనాలు**
**ఫ్రెషర్లకూ అందివచ్చే అవకాశాలు.. స్కిల్స్‌తోనే పని**
**వచ్చే నాలుగైదేండ్ల వరకు ఉద్యోగాలకు ఢోకా లేదు** › 8

# మనోళ్లే కొలువుల మొనగాళ్లు

## ఉద్యోగ ప్రతిభలో తెలంగాణ టాప్

క్రిటికల్ థింకింగ్‌లో రాష్ట్ర యువత చాంపియన్
ఉద్యోగాలు పొందే యువత ఉన్న రాష్ట్రంగా గుర్తింపు
సంఖ్యానైపుణ్యాల్లోనూ తెలంగాణకు మొదటిస్థానం
వెల్లడించిన ఇండియా స్కిల్స్ -2024 నివేదిక
టీహబ్, టీవర్క్స్‌తో యువతను ప్రోత్సహించిన ఫలితం

*కొలువులు సాధించడంలో తెలంగాణ యువత ముందంజలో ఉన్నది. నైపుణ్యసామర్థ్యం, క్రిటికల్ థింకింగ్‌తో గరిష్ఠంగా ఉద్యోగాలను కొల్లగొట్టడంలో తెలంగాణ యువత దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నదని ఇండియా స్కిల్స్-2024 నివేదిక వెల్లడించింది.*




హైదరాబాద్, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ): ఇలా డిగ్రీ పూర్తిచేయగానే, అలా ఉద్యోగాలు పొందగలిగే యువత ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. దేశంలో గరిష్ఠ ఉపాధి సామర్థ్యాలున్న యువత కలిగిన రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. 18-21 ఏండ్ల వయసున్న వారు తెలంగాణలో 85.45 శాతం ఉపాధిని పొందగలిగే ప్రతిభను కలిగి ఉన్నారు. జాతీయంగా ఇదే అత్యధికం. తరువాతిస్థానాల్లో తమిళనాడు (65.65), బీహార్ (60), పంజాబ్ (58.26), హర్యానా (56.14) టాప్-10లో నిలిచాయి. ఈ ఆసక్తికర విషయాలు ఇండియా స్కిల్స్-2024 నివేదికలో వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. క్రిటికల్ థింకింగ్, సంఖ్యానైపుణ్యాల్లో తెలంగాణ టాప్‌లో ఉన్నది.

**నివేదికలో మరికొన్ని విశేషాలు:**

- ఇంటర్న్‌షిప్ పట్ల అత్యధికంగా ఏపీ 98.33 శాతంతో మొదటిస్థానంలో ఉండగా, తెలంగాణ 96.72 శాతంతో రెండోస్థానంలో నిలిచింది. ఇది త్వరగా › 10వ పేజీలో



# నిరసన 'కుస్తీ'.. కదిలిన కుర్చీ!

## భారత రెజ్లింగ్ సమాఖ్య రద్దు

- మల్లయోధుల నిరసనతో దిగివచ్చిన కేంద్రం
- నష్టనివారణకు క్రీడాశాఖ కీలక నిర్ణయాలు
- డబ్ల్యూఎఫ్ఐ నూతన పాలకమండలిపై వేటు
- రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన బ్రిజ్‌భూషణ్
- వరుస ఆరోపణలతో మాజీ అధ్యక్షుడి ప్రకటన
- పోరాటం కొనసాగిస్తామంటున్న మహిళా రెజ్లర్లు

*మల్లయుద్ధానికి మకిలిపట్టిందంటూ రోడ్డెక్కిన మహిళా రెజ్లర్ల నిరసనకు కేంద్రం దిగివచ్చింది. ఏడాదిపాటు కొనసాగిన వారి ఆందోళనతో అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ఠ మసకబారింది. చివరి అస్త్రంగా రెజ్లర్లు తమ అవార్డులను వెనక్కి ఇచ్చేయడంతో కేంద్ర ప్రభుత్వంలో చలనం వచ్చింది. కుస్తీ వీరుల జీవితాలతో ఆటలాడుతున్న భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) కొత్త ప్యానల్‌పై కేంద్ర క్రీడాశాఖ ఆదివారం వేటు వేసింది. మరోవైపు వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న బ్రిజ్‌భూషణ్ తాను ఇక రెజ్లింగ్ నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు.* › 11

# ఇడువని ఇగం

**రాష్ట్రమంతా చలి తీవ్రత.. 10రోజులుగా క్షీణిస్తున్న రాత్రి ఉష్ణోగ్రత**
**ఉత్తర తెలంగాణలో సింగిల్ డిజిట్‌కు.. ఎన్‌హెచ్-161ను కమ్మేసిన మంచు**
**మరో మూడ్రోజులు మరింత చలి తీవ్రత.. వాతావరణ శాఖ హెచ్చరిక**

హైదరాబాద్, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంపై చలి పంజా విసురుతున్నది. ఈశాన్యం నుంచి గాలులు వీస్తుండటంతో పది రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. శనివారం రాత్రి పలు జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత, సోనాలలో 8.5, బేల 9.2, బజార్ హత్నూర్‌లో 9.3, పొచ్చెరలో 9.5, పెంబిలో 9.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే చలి తీవ్రత ఎక్కువ ఉన్నది. రాబోయే 2-3 రోజులు చలి తీవ్రత కొనసాగే అవకాశం › 3వ పేజీలో




NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN
సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు
12 గ్రుడ్ల రిటైల్ ధర ₹ 79
ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 85
డ్రస్డ్ స్కిన్‌తో కిలో 155
రిటైల్ లైవ్ బర్డ్ కిలో 107
స్కిన్‌లెస్ కిలో 177
Conditions Apply.